
పాఠం

# 8. తానె తందాన (ఎ, ౧)



తాన తందన తానె తానే తందానా – రాజనందాన
లంబాడి తండల్ల ఎరుక జెప్పుత – సోది జెప్పుత
పోయిరా కోడాల పోయిరావమ్మా – చెప్పిరావమ్మ
అన్ని సొమ్ములు బెట్టి అద్దంల జూసే – ముద్దులా కోడలు
అద్దంల తన నీడ దిద్దినట్టుండే – అద్దినట్టుండే
తాన తందన తానె తానే తందానా – రాజనందాన

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

(ఆ) పాఠంలోని బొమ్మలు చూసి ఏం జరుగుతున్నదో చెప్పండి.

(ఇ) మనం ఏదైన పండుగ రోజున గాని లేదా చుట్టాల ఇంటికి గాని పోయే ముందు ఎట్లా తయారైతామో చెప్పండి.

(ఈ) సోది చెబుతున్నట్లు అభినయించండి.

## చదువండి


(అ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి గీత గీయండి.

1. పోయిరా కోడాల
2. సోది జెప్పుత
3. అద్దంల తన నీడ



(ఆ) కింది పదాలు చదువండి. ్ద, ్ప ఒత్తులున్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ముద్ద | - | గద్ద | వద్దు | - | హద్దు |
| చద్ది | - | మద్ది | ఉప్పు | - | పప్పు |
| గద్దె | - | మిద్దె | కన్ను | - | మన్ను |
| దొప్ప | - | కౌచిప్ప | కప్ప | - | గొప్ప |
| దుప్పి | - | చప్పిడి | తప్పు | - | ఒప్పు |
| కొప్పెర | - | కుప్పెలు | అప్పు | - | ముప్పు |



(ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడా ఏమున్నది?

1. ముద - ముద్ద
2. గుదులు - గుద్దులు
3. ఉదెర - ఉద్దెర
4. కప - కప్ప
5. పుపొడి - పుప్పొడి
6. కపు - కప్పు



SCERT TELANGANA

(ఈ) కింది పదాలు జతపరిచి రాయండి.


1. ఎద్దుల గుంపు 1......................

2. గద్దల బండి 2. ......................

3. పప్పు జోడు 3....................

4. చెప్పుల చారు 4......................





(ఉ) కింది అక్షరాలు కలుపుకుంటూ పదాలు రాయండి.

అ, పొ, చె, జు → ట్టు

ఎ, ము, గు, వ → ద్దు

మొ, కు, చి, తె → ప్ప

మి, గ, అ, వి → ద్దె

(ఊ) కింది వాక్యాలలో కొన్ని అక్షరాలకు ఒత్తులు లేవు. సరైన ఒత్తులు చేర్చి చదువండి.

1. చెటు తొరలో పాలపిట

2. ఎదుల బండి పోతుంది.

3. పెదలమాట చదిమూట

4. ఉపులేని పపు చపగా ఉంటుంది.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ద్ద | ద్దా | | | | | | | | | | | | |
| ప్ప | ప్పా | | | | | | | | | | | | |

| ద్ద | ద్ది | ప్ప | ప్పు | ద్దు |
|---|---|---|---|---|
| ఉదా: గద్ద | చద్ది | మొప్ప | ఉప్పు | ఎద్దు |
| ________ | ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ | ________ |

(ఆ) బొమ్మలకు బదులుగా పదాలతో వాక్యాలు చదవండి. రాయండి.

1. పాప  లో చూసి బొట్టుపెట్టుకున్నది. ........................................
........................................................................
2. తాత  కొన్నాడు. ........................................................
3.  బెకబెక అంటుంది ........................................
4.  బండిని గుంజుతున్నాయి. ........................................

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.



| | | | |
|---|---|---|---|
| అ | క | ము | వె |
| గ | న్న | ఉ | ప్పు |
| సు | ప్ప | ల్ల | ద్ద |
| ద్ర | ప | ట్ట | ం |

ఉదా: అల్లం

________ ________
________ ________
________ ________
________ ________

SCERT TELANGANA

(ఈ) కింది వాక్యాలలోని పదాల వరుసను సరిచేసి అందంగా గీతలలో రాయండి.

1. వేసుకుంది సీత చెప్పులు

..........................................................................................

..........................................................................................

2. చెద్దరు తమ్ముడికి కప్పాడు మహేష్

..........................................................................................

..........................................................................................

3. భవాని కుట్టింది అద్దాలు గౌనుకు

..........................................................................................

..........................................................................................

4. చెప్పకూడదు ఎప్పుడూ అబద్ధాలు ఎవరూ

..........................................................................................

..........................................................................................



## సృజనాత్మకత



కింది పదాల ఆధారంగా వాక్యాలు రాయండి.

ఉదా: గట్టు - చెట్టు

గట్టు మీద చెట్టు ఉన్నది.

1. చెట్టు - పిట్ట

..........................................................................................

..........................................................................................

2. పిట్ట - పుల్లలు

..........................................................................................

..........................................................................................

3. పుల్లలు - గూడు

..........................................................................................

..........................................................................................

4. గూడు - పిల్లలు

..........................................................................................


..........................................................................................

SCERT TELANGANA


# సోపతి




## చదువు - ఆనందించు





ఒక కుందేలు, కోతి సోపతి ఉండేవి.




ఒక రోజు కుందేలు బావిలో పడింది.




అది కోతి చూసింది.




కోతి ఊడను పట్టుకొని ఊగులాడింది.




కుందేలు కోతి తోకను పట్టుకున్నది.




కోతి తోకను పట్టుకొని
కుందేలు పైకి ఎక్కింది.

SCERT TELANGANA

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22